

నేటి నుంచి 'పది' మూల్యాంకనం

- మాంటిస్సోరి పాఠశాలలో క్యాంపు ఏర్పాటు
- జిల్లాకు రానున్న 2.40 లక్షల జవాబు పత్రాలు
- మూల్యాంకనం రేట్లు పెంచాలని డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టెన్త్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ బుధవారం నుండి ఈ నెల 26 వరకు కర్నూలు జిల్లాలో ప్రారంభం కానుంది. టెన్త్ మూల్యాంకనం నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మూల్యాంకన ప్రక్రియలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఇచ్చే రెమ్యూనరేషన్ రేట్లు పెంచాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కర్నూలు నగరంలోని మాంటిస్సోరి పాఠశాలలో టెన్త్ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ చేపట్టేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపుగా జిల్లాకు 2.40 లక్షల జవాబు పత్రాలు మూల్యాంకనం చేసేందుకు కేటాయించారు. ఈ మూల్యాంకన ప్రక్రియను నిర్వహణకు 150 మంది చీఫ్ ఎగ్జామినర్స్, 750 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్ 250 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు. ఈ మూల్యాంకన ప్రక్రియకు క్యాంపు ఆఫీసర్గా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి వ్యవహరిస్తారు. ఆయనతోపాటు విద్యాశాఖ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్ కూడా సహాయకులుగా ఉంటారు. ఈ జవాబు పత్రాల మూల్యాంకర ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రోజు 40 జవాబు పత్రాల మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో పాల్గొనే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు నియామక ఉత్తర్వులను కూడా జారీ చేశారు. ఈ మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు విద్యాశాఖ చెల్లిస్తున్న రెమ్యూనరేషన్ రేట్లు పది సంవత్సరాలుగా వాటినే కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది ఉపాధ్యాయ సంఘాలు టెన్త్ మూల్యాంకన రెమ్యూనరేషన్ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ విద్యాశాఖఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రెమ్యూనరేషన్ రేట్లు పెంచకపోతే స్పాట్ ప్రక్రియను అడ్డుకుంటామని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

మతోన్మాదులను సాగనంపి..

దేశాన్ని కాపాడుకుందాం...

- సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో విస్తృతం ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం, సిపిఐ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కర్నూలు నగరంలోని నేతాజీ సర్కిల్ నుండి, రోజా వీధి, ప్రకాష్ నగర్, నర్సింహారెడ్డి నగర్ , కొత్తపేట తదితర ప్రాంతాలలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ కబంధహస్తాల నుండి ఈ దేశాన్ని కాపాడాలని మోడీకి హటావో దేశ్‌కి బచావో అనే నినాదంతో ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు జరుగు ప్రచార కార్యక్రమం మంగళవారం నరసింహా ఆచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం చేస్తూ బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్‌ఏ. సుభాన్, ఎం రాజశేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, సిపిఐ కార్యదర్శి చంద్రశేఖర్, మహేష్ తదితరులు మాట్లాడారు. దేశభక్తి ముసుగులో దేశాన్ని అమ్మేస్తున్నారని నరేంద్ర మోడీ, అమిత్ షా బిజెపి ప్రభుత్వంపై, వారు నిప్పులు చెరిగారు. ఎపికి ప్రత్యేక హోదాఇస్తాం అని ఎన్నికల ముందు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత ఇచ్చే ప్రసక్తే లేదని మాటమార్చిందన్నారు. వంట గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలు ప్రత్యేకంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందన్నారు. ఈ ప్రచార భేరి కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు అబ్దుల్ దేశాయి, షరీఫ్, నగరకమిటీసభ్యులు మాబాష, శివ, మద్దిలేటి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



వీకర్ సెక్షన్ కాలనీ బహిరంగసభలో మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి

బిజెపి ఓడించి నరేంద్రమోడీని సాగనంపండి .... ఈ దేశాన్ని రక్షించండి అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రచార యాత్ర నగరంలోని 37.41 వ వార్డులు వీకర్ సెక్షన్ కాలనీలో విస్తృతంగా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ పార్టీల నగర కార్యదర్శులు టి.రాముడు, రామకృష్ణా రెడ్డిల అధ్యక్షతన సభలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్. రసూల్, సిపిఎం నాయకులు ఎన్. అలివేలు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచడం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు వేయడం, మరోవైపు దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేయడం, లేదా ప్రయివేటీకరిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే, విమానాలను, రైల్వేలను, బిఎస్ఎన్ఎల్‌లను, ఎల్ఐసి తదితర ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా, ఆదానీ, అంబానీలకు, బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని, దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సుధాకరప్ప, జమ్మన్న, యేసు, మద్దిలేటి, జాని. బాస్కర్, రోశయ్య, ఉశేన్ బాషా,గుర్రప్ప,లత, అనసూయ, జయమ్మ, సిపిఐ నాయకులు మహేంద్ర, శ్రీనావాసరావు, శేఖర్, కళాకారులు నాగరాజు, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు. కోడుమూరు, వెల్దుర్తి, పత్తికొండలలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు.

భారాలు మోపిన పాలకులు : కెపిఆర్

ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు మోపాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శిర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. వీకర్ సెక్షన్ కాలంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు.సిపిఎం పి.నిర్మల, అలివేలు, టి,రాముడు, సిపిఐ రామకృష్ణ, రసూల్ మాట్లాడారు.



ప్రచార జాతానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్




ప్రచార జాతానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ

బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో బాల్య వివాహాల వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా బాలికలకు వసతి గృహాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటికి సంబంధించిన నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదే విధంగా బడి బయట పిల్లలు ఎంత మంది ఉన్నారో సిఆర్‌పిలు, సచివాలయాల్లో ఉన్న సంక్షేమ, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు,ఎఎన్ఎంలు ,అంగన్వాడీ వర్కర్స్ తో ఇంటింటి సర్వే జాయింట్‌గా చేయాలని డిఇఒ ను ఆదేశించారు. ఒకవేళ వారు వలసలు వెళ్ళి అయ్యింటే ఎక్కడికి వెళ్ళారు అన్న వివరాలను కూడా సేకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, విద్యా, వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఈ అంశంలో సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఏ ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదని, ప్రతి పిల్లవాడు విద్యను అభ్యసించడం చాలా ముఖ్యమని, దానితో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ముఖ్యమని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మహిళల అక్షరాస్యత కేవలం 40 శాతం మాత్రమే ఉందన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి 1436 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. డిఇఒ రంగా రెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్, మధ్యాహ్న భోజన సహాయ సంచాలకులు శామ్యూల్ పాల్, సెక్టోరల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

మట్టినీ వదలని బెంజి మంత్రి...

- 'ఇట్టినా' భూములు నేను కొంటా.. మంత్రి సిద్ధమా..?
- వేదవతి, నగరడోనా పూర్తి చేస్తాం
- 'యువగళం'లో నారా లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/దేవనకొండ/ఆస్పరి

బెంజి మంత్రి గుమ్మనూరు జయరామ్, ఆయన అనుచరులు భూములను, కొండలను, చివరికి మట్టినీ వదలకుండా దోచేస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర మంగళవారం ఆలూరు నియోజకవర్గంలో సాగింది. దేవనకొండ మండలం పల్లెదొడ్డి క్యాంపు సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర గద్దెరాళ్ల, దేవనకొండ, కుంకనూరు క్రాస్, అలారుదిన్నె మీదుగా ఆస్పరి మండలం వలిగొండ క్రాస్ వరకు సాగింది. పల్లెదొడ్డిలో మహిళా రైతు నాగమ్మ గొర్రెల ఫామ్‌ను లోకేష్ పరిశీలించారు. గొర్రెల పెంపకంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పల్లెదొడ్డి గ్రామస్తులు లోకేష్‌ను కలిసి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం ఆగిపోవడంతో గ్రామానికి నీళ్లు లేవని విన్నవించారు. గద్దెరాళ్ల టిడిపి నాయకులు సూరన్న ఆధ్వర్యంలో మహిళలు కలశాలతో లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. గద్దెరాళ్ల గ్రామస్తులు రైతులకు కాలువలు, పిల్ల కాలువలు లేవని, గ్రామంలో రోడ్డు సదుపాయం లేదని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. దేవనకొండ శివార్లలో వేరుశనగ పొలంలోకి లోకేష్ దిగి రైతు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. దేవనకొండలో దళితులతో లోకేష్ మాట్లాడారు. గ్రామంలో ఎస్సీ హాస్టల్, కమ్యూనిటీ హాలు లేవని దళితులు లోకేష్‌కు విన్నవించారు. టిడిపి అధికారంలోకి రాగానే కమ్యూనిటీ హాలు, ఎస్సీ హాస్టల్ నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి దేవనకొండలో మోడల్ స్కూల్ లేదని విన్నవించారు. మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. దేవనకొండలో పాఠశాల విద్యార్థులు ప్లకార్డుల ద్వారా తమ సమస్యలను ప్రదర్శించారు. నాసిరకం భోజనం పెడుతున్నారని తెలిపారు. దేవనకొండ బస్టాండ్ వద్ద టిడిపి నాయకులు ఉచ్చీరప్ప ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ వాసులు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో లోకేష్‌ను సన్మానించారు. పందికోన రిజర్వాయర్ ద్వారా అలారుదిన్నె రైతుల పొలాలకు నీరు అందించాలని అలారుదిన్నె గ్రామస్తులు లోకేష్‌ను కోరారు. ఆస్పరి, దేవనకొండ దూదేకుల సంఘం నాయకులు శాలిసాహెబ్, మాలిక్ బాష ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని నారా లోకేష్‌కు విన్నవించారు. టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీలు వీరభద్ర గౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, శివప్రసాద్, మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వలిగొండ క్రాస్‌లో భోజన విరామం తర్వాత బహిరంగ సభలో లోకేష్ మాట్లాడారు. బెంజి మంత్రి కార్మికుల మందుల డబ్బులను నొక్కి బెంజి కారు కొన్నారని విమర్శించారు. ఇట్టినా కంపెనీకి రైతులు ఇచ్చిన 180 ఎకరాలను మంత్రి కొట్టేశారని, ప్రభుత్వ ధరకు ఇస్తానని ప్రకటన చేశారని, ఆ భూములను తాను కొని పేదలకు ఇస్తానని, దమ్ముంటే మంత్రి ఈ సవాల్ స్వీకరించాలని పిలుపునిచ్చారు. కర్ణాటక నుంచి మద్యం తెచ్చి ఎపి నుంచి బియ్యం తరలిస్తున్నారన్నారు. అవినీతి గురించి రాసిన విలేకరిపై దాడికి పాల్పడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే ఆలూరుకు పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, టిడిపి నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం వలిగొండ క్రాస్ క్యాంపు సైట్‌లో బస చేశారు. మొత్తంగా మంగళవారం 13.3 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది.



కోట్ల సుజాతమ్మను పరిచయం చేస్తున్న నారా లోకేష్



లోకేష్‌కు గజమాల వేస్తున్న నాయకులు



కూలీలతో మాట్లాడుతున్న నారా లోకేష్



ఉపవాసం ఉన్న జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ


జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న జర్నలిస్టులకు నిత్యాసవర సరుకులను ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సీనియర్ వైద్యులు శంకర్ శర్మ పంపిణీ చేశారు. పవిత్ర మాసం రంజాన్ నెలలో ఐదు పూటల నమాజు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని ముస్లింలు నమ్ముతారని ఆయన అన్నారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్ సమాచార శాఖ కార్యాలయం దగ్గర ఉపవాసం ఉంటున్న జర్నలిస్టులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పాటిస్తారని కష్టాలు తొలగిపోవాలని నమాజ్ చేయడం మంచిదేనన్నారు. ప్రజలందరికీ బలాన్ని బలహీనతలను తెలియజేసేందుకు కష్టాలు వస్తాయే తప్ప ఎవరు కష్టాలకు అధైర్య పడొద్దని అన్నారు. ఇస్లాం క్యాలెండర్‌లో ఒక నెల పేరు రంజాన్ అని , దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ అన్నారు.

ఈశ్వరాస్ ట్యుటోరియల్ ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్



నగరంలోని స్థానిక బిర్లా గేట్ సమీపంలో ఉన్న ప్రీమియర్ జూనియర్ కళాశాలలో ఈశ్వర ట్యుటోరియల్ మంగళ వారం ప్రారంభమైంది. ట్యుటోరియల్ కోచింగ్ సెంటర్ ను పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వంశికులు వీరం భట్లయ్య స్వామి ట్యుటోరియల్ గౌరవ సలహాదారుడు ఈశ్వరయ్య సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్. శేషయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ గతేడాది ఎపిఆర్‌జెసి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంట్రన్స్ పరీక్షల్లో తమ ట్యుటోరియల్ చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారన్నారు. ఈఏడాది కూడా అదే స్ఫూర్తితో విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సునీత, రోజ్ దస్తగిరి, వీరేంద్ర కుమార్, అశోక్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

భారత శాస్త్రీయ , సంస్కృతి చరిత్ర పాఠాలు అవసరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మతతత్వ వాదులను ఎదుర్కోవాలంటే...భిన్నత్వంలో ఏకత్వం నిండిన భారతీయ సంస్కృతికి సంబంధించిన చరిత్ర పాఠాలను రూపొందించడం ఎంతైనా అవసరం ఉంది. 6 నుంచి 12వ తరగతి ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలలో గాంధీజీ, మొఘలుల కాలంనాటి చరిత్రను , గణితశాస్త్రం శాస్త్రీయ అంశాలను తొలగించడం దుర్మార్గమని ఎస్ ఎఫ్ఐ మాజీ నాయకులు నగేష్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో భాగ్యనగర్ నుంచి జిల్లా పరిషత్ గాంధీ విగ్రహం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులతో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ బాబు అధ్యక్షత వహించారు. నాగేష్ ,నగర కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయీకరణ చేసినట్లయితే దేశంలోని అన్ని అంశాలను మతతత్వంతో నింప వచ్చునన్న ఉద్దేశంతోనే సంఘపరివార్ విద్యారంగంలోకి జొరబడుతోందన్నారు. ఇందులో భాగంగానే మొఘలుల చరిత్రను, గాంధీజీ లౌకిక విధానాన్ని ఇటీవల ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల నుంచి తొలగిం చారన్నారు. దీనికి కొనసాగింపుగా గుజరాత్ మారణ హోమం, దళితులపై సాగిన హింస వంటి అంశాలనూ పాఠ్యాంశాల నుంచి తీసేశారన్నారు. గాంధీ ప్రార్థనా సమయంలో ఆయనకు గీత, ఖురాన్, బైబిల్ తప్పనిసరని, ఈ విధానానికి భయపడిన హిందుత్వ శక్తులు ఆయనను తుపాకీతో కాల్చి చంపాయన్నారు. హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి గాంధీజీ జీవితం గొప్ప ఉదాహరణ అన్నారు. అందుకే గాంధీజీ జ్ఞాపకాలను ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల నుంచి తొలగిస్తున్నారన్నారు. హిందూత్వ వాదులతో పాటుగా మతతత్వ జాతీయవాదులను ఎదుర్కోవాలంటే భిన్నత్వంలో ఏకత్వం నిండిన భారతీయ సంస్కృతికి సంబంధించిన చరిత్ర పాఠాలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు నరసింహా, నగర నాయకులు మల్లేష్ , జాన్ , కుమార్, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శనుద్దేశించి మాట్లాడుతున్న నగేష్

చందనా బ్రదర్స్ జ్యూలరీ అండ్ టెక్స్‌టైల్స్ లో పండుగ ఆఫర్స్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ :

కర్నూలు అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లోనిచందనా బ్రదర్స్‌లో రంజాన్ , అక్షయ తృతీయ సందర్భంగా అబ్బురపరిచే ఆఫర్స్ ఉన్నాయని నిర్వహకులు తెలిపారు. టెక్స్‌టైల్స్ రంగంలో ప్రతి రూ.2999 విలువ గల కొనుగోలు పై కచ్చితమైన బహుమతి1o1 ,1o2 కంబో ఆఫర్స్ ,50 శాతం వరకు తగ్గింపు, జకాత్ వస్త్రాలు హోల్ సేల్ ధరలకే లభిస్తాయన్నారు. జ్యూలరీ విభాగంలో అక్షయ తృతీయ సందర్భంగా ప్రతి నగకొనుగోలు పై ఒక స్క్రాచ్ కార్డ్‌పై ప్రతి గ్రాముపై రూ.150 నుంచి రూ.300 వరకు తగ్గింపు పొందే చక్కటి అవకాశం ఉందన్నారు. రంజాన్ పర్వదిన సందర్భంగా గోల్డెన్ తోఫాలో భాగంగా తరుగు 4.5 శాతం నుండి ప్రారంభమవుతుందన్నారు. సిల్వర్ మేకింగ్ పై 50శాతం తగ్గింపు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చందనా బ్రదర్స్ మేనేజర్ కోరారు.

ఎట్టకేలకు వేలం నిర్వహణ

అత్యధిక వేలాన్ని నిర్వహించినటెండర్ దారులు

కర్నూలు వ్యవసాయ మార్కెట్ షాపుల వేలం



ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : కర్నూలు వ్యవసాయ మార్కెట్ రోడ్డు వైపు ఉన్న షాపుల వేలం మంగళవారం మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మొత్తం 15 షాప్ ల వేలాన్ని నిర్వహించారు. ఈ వేలం ప్రకటనకు దాదాపు 217 మంది టెండర్ దరఖాస్తులు చేశారు. మొదటగా ఈ నెల 15 న టెండర్ నిర్వహించాలనుకున్నా అనివార్య కారణాలతో 18కి వాయిదా పడింది. మంగళవారం కూడా వాయిదా పడుతుందేమో అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. టెండర్ ఫారాల్లో ఎక్కడ కూడా పెంచే జిఎస్‌టి, అద్దెలు, రీటెండర్ నిర్వహణ గురించి కనపరచలేదు. ఇప్పుడు టెండర్ కు వచ్చాక ఇవన్నీ చెప్పడం సరైంది కాదని టెండర్ దారులు అధి కారులకు కాసేపు వాగ్వివాదం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాలుగవ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో టెండర్‌ను సజావుగా నిర్వహించారు. కాసేపు ఉద్రిక్తత వాతావరణం ఉన్నా టెండర్ నిర్వహణను అధికారులు పూర్తి చేశారు. 15 షాప్‌ల టెండర్ 1 నుండి7 షాప్ లుపెద్దవి వాటి ప్రభుత్వ ధర రూ.11154,8 నుండి 15 వరకు చిన్నషాప్ లు వాటి ధర రూ.3960 గా నిర్ధారించారు. ఎవ్వరు ఊహించనంత వేలం పలకడంతో అందరిని ఆశ్చర్యానికి గురిచేశారు. పెద్ద షాప్ లు రూ.11154 కు ధర కాను అత్యధికంగా రూ.42200, చిన్న షాపులురూ.3960 కి గాను రూ.35,000 టెండర్ పలకడం మార్కెట్ కమిటీకి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ప్రతి ఏడాది 5 శాతం అద్దె పెంచడం, ఇప్పుడు పలికిన ధర కు 18 శాతం జిఎస్టీ, కలిపి మరియొక రూ.50 వేలు డిపాజిట్ చేయాల్సిందిగా అధికారులు తెలిపారు. వీటన్నిటికి కలిపి మార్కెట్ కమిటీకి దాదాపు రూ.కోటి మేర ఆదాయం వస్తోందని అధికారులు తెలుపుతున్నారు. మార్కెట్ ఎడిఎం నారాయణ మూర్తి, కార్యదర్శి గోవిందు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుబ్బారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జయప్రకాశ్ నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న పిబివి సుబ్బయ్య

సాయి సుబ్బయ్య రవీంద్రకు 'బెస్ట్ స్కూల్ అవార్డు'

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మాధవినగర్ లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు, రెవెన్యూకాలనీ లోని రవీంద్ర టాలెంట్ స్కూల్స్ ఐఐటి ఈ-అభ్యాస్ అకాడమీ వారు హైదరాబాదు రవీంద్ర భారతిలో నిర్వహించిన సభలో కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య 'బెస్ట్ స్కూల్ అవార్డు'ను పొందారు. ప్రముఖ పద్మశ్రీ ఆవార్డు గ్రహీత, శాంత బయోటిక్ అధినేత వరప్రసాదొడ్డి, లోక్ సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ తదితరులు నిర్వహించిన సభలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిబివి.సుబ్బయ్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహణ, ప్రణాళిక గురించి మేధావుల చేతుల మీదుగా అవార్డును తీసుకోవడం సంతోషదాయకమన్నారు. తాము ప్రణాళికాబద్ధంగా ఒత్తిడి లేని విద్యను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సోలార్ ప్రాజెక్టులో క్రేన్ కింద పడి వ్యక్తి దుర్మరణం

బాధితుని కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : గుమ్మితం తండా వద్ద గ్రీన్ కో సంస్థ చేపట్టిన జల విద్యుత్ సోలార్ ప్రాజెక్టు పనుల వద్ద క్రేన్ కింద పడి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సాదిక్ అలాం అన్సారీ దుర్మరణం చెందారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ, ఓరకల్లు మండల కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ, బి నాగన్న మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయిన జల విద్యుత్ సోలార్ పవన విద్యుత్ ప్రాజెక్టు వద్ద పశ్చిమ బెంగాల్ ఒరిస్సా బీహార్ జార్ఖండ్ అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికులు ఎటువంటి సేఫ్టీ లేకుండా సౌకర్యాలు లేకుండా ఇక్కడికి వచ్చి పనులు చేస్తున్నారన్నారు. అనేకమంది కాళ్ల చేతులు విరగ్గొట్టుకొని ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కార్మికులకు సేఫ్టీ సౌకర్యాలు లేవని కనీసం ప్రభుత్వ అధికారులైన ఏయే పరిశ్రమల్లో ఏ ఏ రాష్ట్రాల నుండి ఎంతమంది కార్మికులు వచ్చారు వారి వివరాలను నమోదు చేయడంలో మండల ఉన్నతాధికారులు తీవ్రంగా విఫలం చెందారని విమర్శించారు. కేరళ రాష్ట్రంలో వలస కార్మికుల కోసం ప్రత్యేక చట్టం చేసి వారి వివరాలన్నిటిని నమోదు చేసుకుని కార్మికులకు అండగా అక్కడి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు ఏఏ పరిశ్రమలు ఉన్నాయి ఆ పరిశ్రమలలో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు?. ఇతర రాష్ట్రాల నుంచి ఎంతమంది కార్మికులు వచ్చారు ఇక్కడ ఉన్న కార్మికులు ఎంత మంది పనులు చేస్తున్నారో వివరాలను నమోదు చేయాలన్నారు. వారికి ఆయా పరిశ్రమలలో ఎంతవరకు సౌకర్యాలు ఉన్నాయి అనే విషయాన్ని గుర్తించాలన్నారు. తక్షణమే గ్రీన్ కో కంపెనీలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి రూ. 50 లక్షలు పరిహారం ఇచ్చి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



కొండను పరిశీలిస్తున్న నాయకులు

నర్సప్ప కొండ పగిలి
పది రోజులైనా పట్టించుకోరా..?

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ఎస్సీ కాలనీలో పగిలిన నర్సప్ప కొండ సమస్యను ఇంకెన్నాళ్లకు పరిష్కరిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు ప్రశ్నించారు. మంగళవారం గౌస్ దేశాయి, ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నరసింహులు, దేవేంద్ర, సిఐటియు నాయకులు బతకన్న, మునెప్పతో కలిసి కొండను పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిన ఎండ తీవ్రత కారణంగా కొండ పగిలిపోయిందన్నారు. గతంలో అధికారుల అలసత్వం కారణంగానే నర్సప్ప కొండకు చుట్టూ ఉన్న అర ఎకరాలోని కొండలను ఎలాంటి అనుమతులూ లేకపోయినా సంపూర్ణంగా తీసేశారని తెలిపారు. అటాచ్ లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో నర్సప్పకొండ పగిలిపోయిందని చెప్పారు. కొండ పగిలాక పాలకులు, అధికారులు చూసిపోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. కొండ పక్కనున్న రోజువారీ కూలిపై ఆధారపడి పనిచేసే దళితులకు ఒక పూట భోజనం పెట్టి, స్కూల్‌లో పడుకోండని చెప్పి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఘటన ప్రాంతాన్ని పరిశీలించడంతోపాటు పెద్ద యంత్రాల సహకారంతో కొండను సంపూర్ణంగా తీసివేసి, దళితుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. లేకపోతే దళితులందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

బ్యానర్ల తొలగింపు సమంజసం కాదు

- టిడిపి నాయకుల అభ్యంతరం

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించడంపై టిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 20 నుంచి ఆదోని నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. పెద్ద పెండేకల్లు, ఆరేకల్లు మీదుగా పట్టణంలోకి ప్రవేశించనుంది. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు చందా సాహెబ్ దర్గా, పోలీసు కంట్రోల్ రూమ్, మున్సిపల్ మెయిన్ రోడ్డు, ఆర్ట్స్ కళాశాల రోడ్డు, శ్రీనివాస భవన్ మీదుగా స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారుల సూచన మేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా మున్సిపల్ రోడ్డులో దుకాణాలకు అడ్డంగా ఉన్న వాటిని తొలగించేందుకు మున్సిపల్ ఉద్యోగులు పూనుకున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తనయుడు భూపాల్ చౌదరి, నాయకులు మంగళవారం భారీగా మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు. యాత్ర ముగియగానే బ్యానర్లు తొలగిస్తామని చెప్పినా ఎందుకు తీసేందుకు పూనుకున్నారని, ఇది సమంజసం కాదని భూపాల్ చౌదరి కమిషనర్‌తో వాగ్వాదానికి దిగారు. దుకాణదారుల అనుమతి, నిబంధనల మేరకే బ్యానర్లు ఏర్పాటు చేశామని, కార్యక్రమం ముగియగానే తీసేస్తామని చెప్పడంతో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి వెనక్కి తగ్గారు. ఈ ఏడాది జనవరి 26 నుంచి ఫ్లెక్సీలు నిషేధమని ప్రభుత్వం జిఒ జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ నాయకులకు వివరించారు. అధికార పార్టీ నాయకుల బ్యానర్లు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసినా స్పందించని మున్సిపల్ ఉద్యోగుల వ్యవహారం పట్ల టిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నాయకులు ముజీబ్ అహ్మద్, రంగస్వామి నాయుడు, లక్ష్మీనారాయణ, జయరాం, వాల్మీకి వెంకటేష్, జగదీష్ ఉన్నారు.



మున్సిపల్ కమిషనర్‌తో చర్చిస్తున్న భూపాల్ చౌదరి

సచివాలయ వ్యవస్థ అభాసుపాలు...

- సమయపాలన పాటించని సిబ్బంది - ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో గ్రామ సచివాలయాల ఏర్పాటు ఒకటి. గ్రామ సచివాలయ వ్యవస్థ ఆచరణలో అభాసుపాలవుతోంది. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. లబ్ధిదారులకు సరయిన సమయంలో సేవలు అందడం లేదు.

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల సేవలు, సంక్షేమ సేవలను ఒకే చోట అందుబాటులో ఉంచేందుకు వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. పరిపాలన వికేంద్రీకరణకు తోడ్పాటు అవుతుందని సచివాలయాలను ఏర్పాటు చేసింది. ప్రజల సమస్యలకు 72 గంటల్లో వారి గ్రామంలోనే పరిష్కారం లభించేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఉద్యోగుల అవగాహన రాహిత్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ వ్యవస్థ విమర్శల పాలవుతోంది. సచివాలయాలకు రంగులేసి మురిసిపోయిన పాలకులు ఆ తర్వాత వాటి పాలనను మరచిపోయారు. ఏ సచివాలయంలో చూసినా సమయానికి ఉద్యోగులు రారు. ఒక వేళ వచ్చినా వారు ఏ పని చేయాలో చెప్పే అధికారులు లేరు. ఎవరు వస్తున్నారో, ఎవరు పని చేస్తున్నారో పర్యవేక్షించే నాథుడే లేడు. ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు అందరూ యువత కావడంతో ఎవరు ఏమిటో తెలుసుకోవడం కష్టంగా ఉంది. కొన్ని చోట్ల రెండు సచివాలయాలు ఒకే చోట పెట్టడంతో ప్రజలు తెలుసుకోలేక గందరగోళానికి గురవుతున్నారు. ఆలోచన ఉండగానే సరిపోదు, ఆచరణ కూడా సక్రమంగా ఉండాలని పలువురు పేర్కొంటున్నారు.

ఆదోని మండలంలో 37 సచివాలయాలు ఉన్నాయి. ఏ సచివాలయానికి వెళ్లినా ప్రజలు సమస్యలతో అల్లాడిపోతున్నారు. మరీ ముఖ్యంగా ఉద్యోగులు సమయానికి రాక, వచ్చినా వారి పనిలోనే వారు ఉండడం



గ్రామ సచివాలయం

సచివాలయానికి వచ్చిన వారితో, కనీసం ప్రజలతో సరిగ్గా మాట్లాడకపోవడం వల్ల గ్రామ సచివాలయ వ్యవస్థ అభాసుపాలవుతోంది. సచివాలయ వ్యవస్థ గందరగోళానికి వేదికగా మారింది. వాలంటీర్లు ఎవరు పని చేస్తున్నారో తెలియడం లేదు. ఉద్యోగులకు ఏం చేయాలో పాలు పోవడం లేదు. ఉన్నతాధికారులకు ఎలా గైడ్ చేయాలో ఆలోచించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

పర్యవేక్షణ ఏదీ..?

సచివాలయాలపై పర్యవేక్షణ కొరవడింది. వాలంటీర్లు అంతా అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల అనుచరులుగా వ్యవహరిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు సైతం వారికి పని చెప్పడానికి భయపడుతున్నారు. వారిలో ఎవరు డ్యూటీ చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. పైగా చాలా చోట్ల వాలంటీర్లు ఎవరన్నది కూడా తెలియని స్థితి. వీరిపై కమిషనర్, ఎంపిడిఒ స్థాయి అధికారులు సైతం చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఏం పని చేయాలో (జాబ్ చార్ట్) తెలియని దుస్థితి. పైగా వారిపై పర్యవేక్షణ కొరవడింది. ఉద్యోగులు ఉదయం 10 గంటలకు సచివాలయానికి రావాల్సి ఉన్నా గంట పాటు, గంటన్నర పాటు ఆలస్యంగా వస్తున్నారు.

నమ్ముకున్న వారికి ఎప్పుడూ అన్యాయం జరగదు

- సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపిని నమ్ముకొని, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న నాయకులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అధిష్టానం ఎప్పుడూ మరువదని సొసైటీ ఛైర్మన్ ఉనేబాద్ మల్లికార్జున, వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. మంగళవారం చిప్పగిరిలో బెల్డోనా సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో, వైసిపి ఆదేశాలతో సొసైటీ అధికారులు రామరాజు, కార్యనిర్వాహక అధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో ఉనేబాద్ మల్లికార్జున నూతన ఛైర్మన్‌గా, డైరెక్టర్లుగా ఏరూరు రంగస్వామి, రామాంజినప్ప బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కష్టకాలంలోనూ పార్టీ, గుమ్మనూరు జయరాం వెంట నడిచిన వారందరికీ ఆలస్యమైన ఏదో ఒక సందర్భంలో న్యాయం జరుగుతుందన్నారు. సొసైటీ అభివృద్ధి కృషి చేస్తూ రైతులకు ఏ పరికరాలు వచ్చినా సబ్సిడీతో అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ బాధ్యతలు అప్పగించిన మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ డైరెక్టర్ నాగార్జున, ఉప సర్పంచి మణికంఠ, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, శ్రీధర్, మంజు, దామోదర, పవన్, ఓబులపతి, సిద్ధ, వన్నూరు స్వామి పాల్గొన్నారు.



సొసైటీ సభ్యులను అభినందిస్తున్న గుమ్మనూరు నారాయణ

ముగిసిన నీరజారెడ్డి అంత్యక్రియలు

ప్రజాశక్తి - దేవనకొండ

రెండు రోజుల క్రితం గద్వాల జిల్లా బీచుపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి అంత్యక్రియలు మంగళవారం తెర్నేకల్ గ్రామంలో ముగిశాయి. అంత్యక్రియల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెఇ.ప్రభాకర్, వైసిపి రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి, కుమార్తె హిమవర్ష, సర్పంచి అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు తీసుకెళ్తున్న గ్రామస్తులు

వ్యవసాయేతర భూములకు నిబంధనలు తప్పనిసరి

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్/పెద్దకడబూరు

వ్యవసాయేతర భూములను ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం రైల్వే బ్రిడ్జి, అండర్ రోడ్డు భూ సేకరణ కోసం స్థల ప్రాంతాన్ని పరిశీలించారు. పెద్దకడబూరు మండలం గవిగట్టు గ్రామం క్షేత్రస్థాయిలో పర్యటించారు. రైల్వే అధికారులు, రెవెన్యూ, సర్వేయర్ సమన్వయంతో స్థల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థల సేకరణ నివేదికలు ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. గ్రామంలో రీసర్వే పూర్తయిన ప్రాంతాలకు పొలం సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని రెవెన్యూ, సర్వేయర్ అధికారులను ఆదేశించారు. గవిగట్టు గ్రామంలో పొలం సరిహద్దు రాళ్ల ఏర్పాటును పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రీ సర్వే పూర్తి చేసుకుని సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేయడం ద్వారా ఎలా ఉందని, ఏదైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతులు స్పందిస్తూ... గతంలో తమ సరిహద్దు రాయి ఎక్కడ ఉందో సరిగ్గా తెలిసేది కాదని, ప్రస్తుతం తమ పొలాన్ని ఆధునిక టెక్నాలజీతో సర్వే చేసి పొలం వివరాలు డిజిటలైజేషన్ చేసి భూ హక్కు పత్రాలను ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు.

గర్భిణులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయాలి

గర్భిణులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయాలని సబ్ కలెక్టర్ తెలిపారు. పెద్దకడబూరు మండలం గవిగట్టు గ్రామం, ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనఖీ చేశారు. ముందుగా గ్రామంలో సేవలు ఏ విధంగా చేస్తున్నారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పరిశుభ్రత లోపించకుండా శానిటేషన్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. గర్భిణుల్లో రక్తహీనత, ఐరన్ లోపం తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ వారికి కావాల్సిన గుళికలు, పౌష్టికాహారం అందించాలని సూచించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

వ్యవసాయేతర భూములకు నిబంధనలు పాటించాలి

వ్యవసాయేతర భూములకు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని సబ్ కలెక్టర్ తెలిపారు. ఆదోని మండలం పెద్దతుంబలం గ్రామంలో వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు దరఖాస్తు చేసుకోగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. మార్కెట్ విలువతో 5 శాతం ప్రభుత్వ చలానా చెల్లించాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, రైల్వే డిప్యూటీ ఇంజినీర్ రమణ, రీ సర్వే ఉప తహశీల్దార్ మహేష్, మండల సర్వేయర్ తేజస్విని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవివి జిల్లా అధ్యక్షులు శంకరయ్య

ఘనంగా ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వర్ధంతి

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండలంలోని దుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నారాయణ మాట్లాడారు. ప్రస్తుతం సమాజం అనేక సామాజిక రుగ్మతలతో కొట్టుమిట్టాడుతోందని, ఈ సామాజిక రుగ్మతలను విద్య అనే ఆయుధం ద్వారా రూపుమాపవచ్చని తెలిపారు. ఐన్ స్టీన్ అసాధారణ ప్రతిభ కలవారని, నేటి సమాజానికి ఉపయోగపడుతున్న వైజ్ఞానిక అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. అనంతరం జెవివి జిల్లా అధ్యక్షులు కె.శంకరయ్య మాట్లాడారు. విద్యార్థులు ఐన్ స్టీన్‌ను ఆదర్శంగా తీసుకొని చిన్నప్పటి నుంచే పరిసరాలను పరిశీలించి, చిన్న, చిన్న ప్రయోగాలు చేసి బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు శశిరేఖ బాయి, మైథిలి, సౌజన్య, నవీన్ కుమార్ రెడ్డి, నాగలింగమయ్య, వెంకటేశ్వర్లు, కౌసర్, జగదీప్, పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

- ఇఒఆర్‌డి సంజన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులను బాధ్యతతో నిర్వహించి ప్రజలకు సేవలందించాలని ఇఒఆర్‌డి సంజన్న తెలిపారు. మంగళవారం మండలంలోని ఏరూరు గ్రామంలో సచివాలయాన్ని తనిఖీ చేశారు. సమయ పాలన పాటించని ఉద్యోగుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సర్పంచి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెత్త సంపద కేంద్ర నిర్మాణ పనులు, ఆర్‌బికె నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు తడి, పొడి చెత్త వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రోజూ గ్రామంలో పరిశుభ్రత లోపించకుండా, పారిశుధ్య పనులు చేయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని తెలిపారు. అలాగే రోడ్డుపై మురుగునీరు వదలకుండా చూడాలని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించి అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. వైసిపి నాయకులు సేనాపతి పాల్గొన్నారు.

'ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

ఎమ్మిగనూరు : అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి జి.రామాంజనేయులు సూచించారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక పార్కు రోడ్డులో గల ఎంజి పెట్రోల్ బంకులో అవగాహన కల్పించారు. సిబ్బందితో పాటు ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. పెట్రోల్ బంక్ మేనేజర్ గంగన్న, పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం మాజీ కౌన్సిలర్ సరోజమ్మ మృతి

- సిపిఎం జిల్లా, తాలూకా నాయకుల సంతాపం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిపిఎం మాజీ కౌన్సిలర్ అడ్డాకుల సరోజమ్మ సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. సిపిఎం జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ, గోవిందు, తాలూకా నాయకులు హనుమంతు, రాముడులు సరోజమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సరోజమ్మ మంచి వ్యక్తి అని, ఆమె మృతి వారి కుటుంబంతో పాటు, పార్టీకి తీరని లోటని నాయకులు తెలిపారు. ఆమె కుటుంబానికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. సిపిఎం నాయకులు అబ్దుల్, అంబేద్కర్, వీరేంద్ర, అజిత్, వెంకటేశులు శెట్టి, ప్రజాశక్తి సిబ్బంది రంగయ్య, దేవేంద్ర మూర్తి పాల్గొన్నారు.

ఆలూరులో యువగళం విజయవంతం : టిడిపి

ప్రజాశక్తి - హాలహర్వి

ఆలూరు నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగుతోందని టిడిపి నాయకులు నిట్రవట్టి బివిజి యూత్ నాయకులు తిప్పేస్వామి, సికిందర్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. నియోజకవర్గంలో లోకేష్ పర్యటన అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు కష్టాలను కళ్లారా చూసిన లోకేష్ టిడిపి అధికారంలోకి వెంటనే నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్రతో వైసిపి నాయకుల్లో వణుకు మొదలైందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.





బిజెపి పాలనలో దేశం నాశనం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి-ఆలూరు

బిజెపి ప్రభుత్వ పాలనలో దేశం నాశనమవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని మంగళవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. ఈ ప్రచార భేరి మరకట్టు, పెద్దహోతూరు, ముసానహళ్లి, కమ్మరచేడు, కాత్రికి గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి ఉందని హెచ్చరించారు. సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి, షాకీర్, కె.నాగరాజు, మైనా, ఎం.నాగరాజు, గోవర్ధన్, సిపిఐ నాయకులు రామాంజనేయులు, హోతూరప్ప, శివ, సిద్ధు పాల్గొన్నారు. **మంత్రాలయం**లో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.అంజిబాబు, సిపిఐ జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఎం మండల నాయకులు జయరాజు, సిపిఐ మండల నాయకులు లక్ష్మణ్ సింగ్‌తో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. దేశ ప్రజల రక్షణ కోసం మతోన్మాద బిజెపిని సాగనంపుదామని కోరారు. సిపిఎం నాయకులు అనిల్ కుమార్, ప్రాణేష్ పాల్గొన్నారు. **ఆదోని**లోని ఇందిరానగర్ కాలనీలో సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శులు సుదర్శన్, లక్ష్మన్న ఆధ్వర్యంలో ఐదో రోజు ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు పిఎస్.గోపాల్, కె.అజయ్ బాబు, సిపిఐ పట్టణ నాయకులు వెంకన్న, కల్లుబావి రాజు, ప్రకాష్, ఉసేని, షేక్షావలీ, ఒబి.నాగరాజు, నాయకులు షాబీర్ బాష, ఉదయ్ కిషోర్, రమేష్ కుమార్, తిప్పన్న, వీరేష్, నాగరాజు, రామానాయుడు పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని కల్లుకుంట బస్టాండ్ ఆవరణలో వామపక్షాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచార భేరిలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం నాయకులు పరమేష్, ఆంజనేయ, మండల నాయకులు ఉప్పర శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని ఆరెకల్, బైచిగేరి గ్రామాల్లో 5వ రోజు సిపిఎం, సిపిఐ ప్రచార భేరి కొనసాగింది. సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, సిపిఎం మండల నాయకులు అయ్యప్ప, తిక్కప్ప, నాయకులు అంజిత్ గౌడ్, రామాంజనేయులు, మునిస్వామి, వ్యకాస నాయకులు భీమన్న పాల్గొన్నారు.



ఆలూరులో మాట్లాడుతున్న రాధాకృష్ణ



మంత్రాలయంలో ప్రచార భేరి నిర్వహిస్తున్న నాయకులు

రైతులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి...


- ఎపి ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ సుబ్బరాజు

ప్రజాశక్తి - ఆదోని

వ్యవసాయానికి రైతులు అడగగానే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు సంసిద్ధం చేసుకోవాలని ఎపి ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ సుబ్బరాజు తెలిపారు. కర్నూలు జిల్లా ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ కుమార్‌తో కలిసి మంగళవారం ఆదోని విద్యుత్ భవన్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడారు. విద్యుత్ సంస్థ పురోగతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వ శాఖల ద్వారా బకాయిలు రూ.7,800 కోట్లు, ప్రయివేట్ సంస్థల నుంచి రూ.1800 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. దీనికనుగుణంగానే ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేస్తోందని తెలిపారు. వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాయలసీమ డిస్కం పరిధిలో రోజుకు 5.7 వేల మిలియన్ యూనిట్లు కొనుగోలు జరుగుతోందని చెప్పారు. లోవోల్టేజీ సమస్య రాకుండా అవసరమైన మేరకు సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఆదోనిలో 2 వేల టిడ్కో గృహాలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రూ.450 చొప్పున ఇప్పటికే 500 కనెక్షన్లు ఇచ్చామన్నారు. వ్యవసాయ బోరు మోటార్లకు రైతుల అడగగానే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మండల ఇంజినీర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడకుండా ఎప్పటికప్పుడు స్థానికంగా ఉంటూ వినియోగదారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కొన్ని మండలాలకు ఇన్‌ఛార్జీ ఎఇలు ఉన్నారన్న సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. విద్యుత్ సరఫరాలో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే 1912 నెంబర్‌కు ఫోన్ చేయాలని వినియోగదారులకు సూచించారు. ఆదోని ఎడిఇ పురుషోత్తం, ఎఇలు నాగభూషణం, నరసన్న, చెన్నయ్య, ఉల్లిగప్ప, సంతోష్, శారద పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఉద్యోగులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ సుబ్బరాజు



ప్రజలతో మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం కుంటనహాలు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు తెలిపారు. విద్య, ఆరోగ్యంతో పాటు రైతులు, మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఇన్ని పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి అందిస్తున్న పథకాలు ఎలా ఉన్నాయని అడిగితే ప్రతి వ్యక్తి నోటి నుంచి 'భేష్' అన్న మాట వస్తోందన్నారు. వైసిపి మండల నాయకులు దేశాయి ప్రహ్లాద చారి, ఏకం రెడ్డి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, చెన్నప్ప, శివరాం, సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, సర్పంచి పాల్ దినకరన్, రాఘవేంద్ర రెడ్డి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపిడిఒ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్. నెం.1158/2021

సి.జి.మధుసూదన్ రావు.
...వాది

-ఎదురి-

బి.బాలకృష్ణ తండ్రి లేటు బాల నాగిశెట్టి వ్యాపారము,
ఇంటి. నెం.78-27-బి-1, కృష్ణా నగర్, కర్నూలు.
....ప్రతివాది

ప్రతి వాడికి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ.3,43,733/-లు ఇందు పైన ముందు వడ్డీ, మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖాలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణం ఉన్న 25-4-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా :25-4-2023

హెచ్.కె.జలంధర్ రావు,
జి.గోపాలకృష్ణయ్య,
డి.మహమ్మద్ రఫీ,
పి.సత్యనారాయణ రెడ్డి,
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఐ.ఎ. నెం.513/2021
ఇన్ ఓ. యస్. నెం.1158/2021

సి.జి.మధుసూదన్ రావు. ...వాది/ అర్జిదారు

-ఎదురి -

బి.బాలకృష్ణ తండ్రి లేటు బాల నాగిశెట్టి వ్యాపారము,
ఇంటి. నెం.78-27-బి-1, కృష్ణా నగర్, కర్నూలు.
...ప్రతివాది/ రెస్పాండెంటు

రెస్పాండెంటు /ప్రతి వాది కి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తము వగైరాలు రాగోరి దావా దాఖలు చేస్తూ, దావా బాకీ కి పూచీగా షెడ్యూలు ఆస్తిని హోలు జప్తి చేసి కోరినాడు. ఇందులో రెస్పాండెంట్ అయిన నీకు ఆక్షేపణం ఉన్న 25-4-2023వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు :-

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉదయగిరి సబ్- రిజిస్ట్రేషన్ జిల్లా. మర్రిపాడు మండలం, భూధవాడ గ్రామం, సర్వే.నెంబర్.671 లో ఎకరం 0. 22 సెంట్ల భూమి, సెరిమెట్ట భూమి.
తూర్పు :అనిల్ కుమార్ భూమి. పడమర: బండి రస్తా.
ఉత్తరం :రెస్పాండెంట్ యొక్క మిగిలిన భూమి i.e.రాజా రూరల్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ,
దక్షిణం :సర్దార్ పార్థ పాల్ సింగ్ భూమి.

మార్కెట్ విలువ రూ :4,00,000/-లు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 25-4-2023

హెచ్.కె. జలంధర్ రావు,
జి.గోపాలకృష్ణయ్య,
డి.మహమ్మద్ రఫీ,
పి.సత్యనారాయణ రెడ్డి,
వాది/అర్జీదారు పరం అడ్వకేట్లు,కర్నూలు.

ప్రజాశక్తి
బుధవారం 19 ఏప్రిల్ 2023
5
నంద్యాల





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

మోడీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ

- ప్రచార భేరిలో వామపక్షాల నేతలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్రంలోని ప్రధాని మోడీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని, అందుకోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ లౌకిక శక్తులను ఏకం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఏసురత్నం, సిపిఐ తాలూకా కార్యదర్శి కె.శ్రీనివాసులు తెలిపారు. 'మోడీని గద్దె దించండి–దేశాన్ని రక్షించుకుందాం' ప్రచార యాత్ర మంగళవారం పట్టణంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ ముందు ప్రారంభించారు. గరీబ్ నగర్, ఇందిరా నగర్, సాయిబాబా నగర్, ఏకలవ్య నగర్, అక్కిరాజు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. మోడీ చెబుతున్న అభివృద్ధి మాటల్లో తప్ప చేతల్లో లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని అన్నారు. అదానీ కుంభకోణానికి సమాధానం చెప్పకుండా పార్లమెంట్‌ను కేంద్రం అడ్డుకుందని చెప్పారు. రాజ్యాంగానికి ప్రమాదకారిగా మారిన ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కూటమిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, ఆ శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్, నాయకులు రజాక్, స్వాములు, సురేంద్ర, రామ్ నాయక్, నాగేశ్వరరావు, సద్దాం, శివ, మహమ్మద్, వీరన్న, శివుడు, రమణ, రాజు, రఫిక్, రైట్, మియాసా, మా భాష, ఏఐటియుసి అధ్యక్షులు అతావుల్లా, మహిళా సమైక్య నాయకురాలు స్వాతి, తాజుద్దీన్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల అర్బన్ : నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో సిపిఐ ఆధ్వరంయలో ప్రచార భేరి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతమైన భారాలతో ప్రజలను ఇబ్బంది పెడుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం భారతదేశం మొత్తాన్ని ప్రైవేటీకరణ చేయడంలో సంసిద్ధమయిందని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు నారాయణమ్మ, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా **(మిగతా 6వ పేజీలో..)**



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న నాయకులు ఎ.రాజశేఖర్



నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో మాట్లాడుతున్న నాయకులు

జగనన్న లే అవుట్లలో అన్ని వసతులు

- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఆయుష్మాన్ భారత్ సర్వే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాల పురోగతి పెంచడంతోపాటు నీటి సరఫరా, డ్రైనేజీ, అంతర్గత రహదారులు తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సామూన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇళ్ల నిర్మాణాల పురోగతి, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ఆయుష్మాన్ భారత్ సర్వే ప్రగతి, పారిశుధ్యం, ఉపాధి పనులు తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో అడిగిన వాళ్లకు వెంటనే విద్యుత్ కనెక్షన్, మీటర్ ఇవ్వాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. 0–5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు, పుట్టిన తేదీ ధ్రువీకరణ, 6–19 సంవత్సరాల గ్రాస్ ఎన్రోల్మెంట్ డేటా, గర్భిణుల హెల్త్ చెకప్, రక్తహీనత తదితర అంశాలకు చెందిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ సర్వే 72 శాతం పూర్తి అయిందని మిగిలిన 28 శాతాన్ని కూడా వారం రోజుల్లో పూర్తి చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. పాములపాడు, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లి, నంద్యాల అర్బన్, గడివేముల తదితర మండలాల ప్రగతి తక్కువగా వుందని, సంబంధిత ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల యూనిట్ల పనితీరును పరిశీలించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఈవోఆర్డీలను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ కింద లేబర్ రిపోర్టును గణనీయంగా పెంచాలన్నారు. లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలని ఏపీడీలను ఆదేశించారు. అమృత్ సరోవర్ కింద గుర్తించిన చెరువులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్లస్టర్ల వారీగా ఏప్రిల్‌లో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. స్పందన ఫిర్యాదులకు సంబంధించి ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్‌డివో జనార్ధన్, హౌసింగ్ పిడి రామశేషు, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పరీక్షను జెసి తనిఖీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇ–డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టు 1, 2 ఇ–డివిజనల్ మేనేజర్ పోస్టుల ఖాళీల భర్తీ కోసం మంగళవారం మంగళవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలను జెసి నిశాంతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 109 మంది అభ్యర్థులకు గాను 100 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. క్వశ్చన్ పేపర్ కర్నూలు నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ వారు రూపొందించినట్లు చెప్పారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారిక వెబ్‌సైట్ nandyal.ap.gov.in ద్వారా ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్, ఈ–డివిజనల్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించినట్లు తెలిపారు.



తనిఖీ చేస్తున్న జెసి



రంజాన్ వేళలు

బుధవారం
ఇఫ్తార్ : 6 : 39

గురువారం
సహేరి : 4 : 36

రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల



అల్‌మేవా గౌరవ అధ్యక్షులు అబులైస్, జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, అసోసియేట్ అధ్యక్షులు డా,,జఫ్రూళ్ల ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ తోఫా కిట్లను జిల్లా కలెక్టర్ మనాజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆల్ మేవా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆల్‌మేవా ఉద్యోగుల సమస్యలతో పాటు వెల్ఫేర్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉంటుందని చెప్పారు. ఆల్ మేవా పిలుపును ఆదరించి సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగి దాతకు ధన్య వాదాలు తెలియజేశారు. ముందస్తుగా అందరికి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. అల్‌మేవా నాయకులు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే మైనారిటీ ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా వారి జాకాత్ సొమ్ము నుండి ఆన్‌లైన్ ద్వారా రూ.1,84,000 పంపించగా ఈ సొమ్ముతో, అందరితోపాటు బీదలు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకొనుటకు కావాల్సిన రూ.467 విలువ చేసే సరుకులు కలిగిన 390 రంజాన్ తోఫా కిట్లు తయారు చేశామన్నారు. ఈ కిట్లను ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సభ్యులు అవసరార్థులను గుర్తించి వారి ఇళ్లకు చేరవేస్తారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ నబీరసూల్, మహమ్మద్ గౌస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, ఐఅండ్‌పిఆర్ ఆసిఫ్ అహ్మద్, మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ జాకీర్ హుస్సేన్, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఫేస్ యాప్ కష్టాలు

- రెండు పూటలా ఫొటో దిగాల్సిందే..
- లేనిపక్షంలో వేతనం కట్

ప్రజాశక్తి - పాములపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ కూలీలకు కష్టాలను తెచ్చి పెడుతోంది. కొత్తగా ఉపాధి కూలీలకు రెండుసార్లు ఫొటో సిస్టం పెట్టింది. దీంతో ఉదయం ఒకసారి, సాయంత్రం నాలుగు గంటల తర్వాత మరొక సారి ఫోటో దిగాలి. అలా దిగనట్లయితే ఆరోజు దినసరి వేతనం ఉపాధి కూలీలకు పడదు. ఈ కొత్త పద్ధతులతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే అధికంగా ఎండలు ఉండడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో వివిధ రకాల మార్పులు తీసుకురావడం, బడ్జెట్లో నిధులకు కోత పెడుతూ ఉపాధి నిర్వీర్యానికి కుట్ర పన్నుతోంది.

పాములపాడు మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు 3500 మంది ఉపాధి కూలీలు పనులకు వెళుతున్నారు. వీరు రెండు పూటలా ఫేస్ యాప్ విధానంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఫొటోలు తీసుకోవాలి. ఒకవేళ ఫొటో తీసుకోకపోతే వేతనం పడదు. కూలీలు ఉదయం వంట చేసుకోకుండా పనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాత పద్ధతిని కొనసాగించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న టిసిఎస్ నుండి ఎన్ఐసికి మార్పు చేసింది. ఈ పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లింది. గతంలో కూలీలకు పనిముట్లకు, మజ్జిగ, నీళ్లకు అదనంగా ఇన్‌సెంటీవ్ పడేది. మేటిలకు, ఒక ఉపాధి కూలీకి మూడు రూపాయలు చొప్పున ఇన్‌సెంటీవ్ పడేది. అదనపు ఇన్సెంటివ్ మార్చిలో 20 శాతం, ఏప్రిల్, మేలో 30 శాతం పడేది. పని ప్రదేశంలో నీడ వసతులు, మజ్జిగ వంటి ఏర్పాటు చేసేవారు. ఎన్ఐసి పద్ధతి ద్వారా పని ప్రదేశంలో జియో ట్రాక్ ఫొటో తీయాల్సి ఉంది. రెండుసార్లు ఖచ్చితంగా ఫొటో తీయాలి. మేటీలకు ఎలాంటి సెల్‌ఫోన్ ఇవ్వకుండా ఫేస్ యాప్ విధానాన్ని అమలు చేయించడం దారుణం. గతంలో 20 మందికి ఒక మేటి ఉండగా ఇప్పుడు 40 నుండి 50 మంది దాకా ఒక మేటీని ఏర్పాటు చేశారు. ఉపాధిలో జరుగుతున్న మార్పుల వలన ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ఉపాధి నిర్వీర్యానికి కుట్ర



ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ 4 శాతం కేటాయించాల్సిన నిధులను 1.3 శాతానికి కుదించింది. గత బడ్జెట్లో 90 వేల కోట్లు కాగా, ఈసారి 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. కొత్తగా రెండు పూటలా ఫొటోల పద్ధతిని తీసుకురావడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే పెట్టాలి. ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి. కూలీలకు అదనపు ఇన్సెంటీవ్, పనిముట్లకి ఇన్‌సెంటీవ్ ఇవ్వాలి. వేసవి దృష్ట్యా పని దగ్గర నీడ, మజ్జిగ తదితర వసతులు కల్పించాలి.

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శెట్టి బాలయ్య.



ఈద్గాను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ఈద్గాలో అన్ని వసతులు కల్పిస్తాం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

పట్టణంలోని చిగురుమాని పేటలోని ఉన్న ఈద్గాలో అన్ని వసతులు కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మంగళవారం ఈద్గా పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, 13వ వార్డు కౌన్సిలర్ టిఈ దినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఎఎన్ఎంను సస్పెండ్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

నందికొట్కూర్ మున్సిపాలిటీ పరిధిలో 4వ సచివాలయ ఆశా వర్కర్‌ను వేధింపులకు గురిచేసిన సచివాలయ ఎఎన్ఎంను సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జగద్గురు మఠంలో డిఎంహెచ్ఒకు సచివాలయ ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ ఎస్ నజిరున్నిసా గత 19 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకుందని, ఏఎన్ఎం సావిత్రి వేధింపులకు గురి చేయడంతో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని అన్నారు. ఏఎన్ఎం సావిత్రిని వెంటనే ఉద్యోగంలో నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

మట్టినీ వదలని బెంజి మంత్రి

- 'ఇట్టినా' భూములు నేను కొంటా.. మంత్రి సిద్ధమా..?
- వేదవతి, నగరడోనా పూర్తి చేస్తాం - 'యువగళం'లో నారా లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/దేవనకొండ/ఆస్పరి

బెంజి మంత్రి గుమ్మనూరు జయరామ్, ఆయన అనుచరులు భూములను, కొండలను, చివరికి మట్టినీ వదలకుండా దోచేస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర మంగళవారం ఆలూరు నియోజకవర్గంలో సాగింది. దేవనకొండ మండలం పల్లెదొడ్డి క్యాంపు సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర గద్దెరాళ్ల, దేవనకొండ, కుంకనూరు క్రాస్, అలారుదిన్నె మీదుగా ఆస్పరి మండలం వలిగొండ క్రాస్ వరకు సాగింది. పల్లెదొడ్డిలో మహిళా రైతు నాగమ్మ గొర్రెల ఫామ్‌ను లోకేష్ పరిశీలించారు. గొర్రెల పెంపకంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పల్లెదొడ్డి గ్రామస్తులు లోకేష్‌ను కలిసి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం ఆగిపోవడంతో గ్రామానికి నీళ్లు లేవని విన్నవించారు. గద్దెరాళ్ల టిడిపి నాయకులు సూరన్న ఆధ్వర్యంలో మహిళలు కలశాలతో లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. గద్దెరాళ్ల గ్రామస్తులు రైతులకు కాలువలు, పిల్ల కాలువలు లేవని, గ్రామంలో రోడ్డు సదుపాయం లేదని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. దేవనకొండ శివార్లలో వేరుశనగ పొలంలోకి లోకేష్ దిగి రైతు కష్టాలను అడిగి తెలుసుకున్నారు. దేవనకొండలో దళితులతో లోకేష్ మాట్లాడారు. గ్రామంలో ఎస్సీ హాస్టల్, కమ్యూనిటీ హాలు లేవని దళితులు లోకేష్‌కు విన్నవించారు. టిడిపి అధికారంలోకి రాగానే కమ్యూనిటీ హాలు, ఎస్సీ హాస్టల్ నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి దేవనకొండలో మోడల్ స్కూల్ లేదని విన్నవించారు. మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. దేవనకొండలో పాఠశాల విద్యార్థులు ప్లకార్డుల ద్వారా తమ సమస్యలను ప్రదర్శించారు. నాసిరకం భోజనం పెడుతున్నారని తెలిపారు. దేవనకొండ బస్టాండ్ వద్ద టిడిపి నాయకులు ఉచ్చీరప్ప ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ వాసులు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో లోకేష్‌ను సన్మానించారు. పందికోన రిజర్వాయర్ ద్వారా అలారుదిన్నె రైతుల పొలాలకు నీరు అందించాలని అలారుదిన్నె గ్రామస్తులు లోకేష్‌ను కోరారు. ఆస్పరి, దేవనకొండ దూదేకుల సంఘం నాయకులు శాలిసాహెబ్, మాలిక్ బాష ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని నారా లోకేష్‌కు విన్నవించారు. టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జిలు వీరభద్ర గౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, శివప్రసాద్, మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వలిగొండ క్రాస్‌లో భోజన విరామం తర్వాత బహిరంగ సభలో లోకేష్ మాట్లాడారు. బెంజి మంత్రి కార్మికుల మందుల డబ్బులను నొక్కి బెంజి కారు కొన్నారని విమర్శించారు. ఇట్టినా కంపెనీకి రైతులు ఇచ్చిన 180 ఎకరాలను మంత్రి కొట్టేశారని, ప్రభుత్వ ధరకు ఇస్తానని ప్రకటన చేశారని, ఆ భూములను తాను కొని పేదలకు ఇస్తానని, దమ్ముంటే మంత్రి ఈ సవాల్ స్వీకరించాలని పిలుపునిచ్చారు. కర్ణాటక నుంచి మద్యం తెచ్చి ఎపి నుంచి బియ్యం తరలిస్తున్నారన్నారు. అవినీతి గురించి రాసిన విలేకరిపై దాడికి పాల్పడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే ఆలూరుకు పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, టిడిపి నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం వలిగొండ క్రాస్ క్యాంపు సైట్‌లో బస చేశారు. మొత్తంగా మంగళవారం 13.3 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది.



లోకేష్‌కు గజమాల వేస్తున్న నాయకులు

సిలిండర్ ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - బనగానపల్లె

అగ్ని ప్రమాదాల వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని భారత్ గ్యాస్ సిబ్బందికి, ప్రజలకు గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణపై అగ్నిమాపక అధికారి నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిలిండర్ అంటుకున్నప్పుడు ఆర్పే విధానం డెమో చేసి వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చాగలమర్రి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడపలో ఏర్పాటు చేసిన జోన్–5 సభకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ భాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం కడపకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపికి రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఇండ్ల లక్ష్మిరెడ్డి, నాయకులు హనీఫ్, జెట్టి నాగరాజు, ఇండ్ల రమణారెడ్డి, అజీం, శేఖర్ రెడ్డి, గఫార్, కొలిమి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా అన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కడపలో జరిగిన జోన్–5 సమావేశానికి నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి నాయకులు తరలివెళ్లారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డకు చెందిన నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బొమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చాగలమర్రి : సభా ప్రాంగణంలో టిడిపి నాయకులు



ఆళ్లగడ్డ : సభలో పాల్గొన్న టిడిపి నాయకులు

విధులు బాధ్యతగా నిర్వహించాలి

- చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు

ప్రజాశక్తి - బేతంచర్ల.

సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం బేతంచర్లలోని 3, 4 సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న మీరే మా భవిష్యత్తు–నీవే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఏ విధంగా వర్తింపజేస్తున్నారు, ఇంకా ఎవరెవరికి వర్తింప చేయడం లేదు, అందుకు గల కారణాలు తక్షణమే తెలుసుకొని లబ్ధిదారులను ఎన్నిక చేసుకొని సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల మధు, జయరాజ్, భాస్కర్, మధు, నడ్డి రమేష్, తిక్క మధు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు సిబ్బంది మోసం చేశారు

- చెంచు పొదుపు మహిళలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని హరినగరం గ్రామానికి చెందిన చెంచు పొదుపు మహిళలు తమను ఇద్దరు వెలుగు సిబ్బంది మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హరినగరం గ్రామానికి చెందిన మహాలక్ష్మి, గృహలక్ష్మి పొదుపు గ్రూపు సభ్యులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శ్రీనిధి నుంచి రూ.3.50 లక్షల రుణం తీసుకున్నామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి నెలా క్రమం తప్పకుండా రుణంతో పాటు వడ్డీ రూ.70 వేలు కూడా చెల్లించామన్నారు. ఈ మొత్తాన్ని అప్పుడు విధులు నిర్వహిస్తున్న వెలుగు సిసి దిల్షాద్, వివోఏ తిరుపాలు, ఇతర గ్రూపులకు మొత్తాన్ని జమ చేశారన్నారు. ఆ గ్రూపుల ద్వారా తిరిగి డ్రా చేసుకొని మొత్తాన్ని ఇద్దరు కలిసి స్వాహా చేశారని ఆరోపించారు. తాము చెల్లించిన మొత్తాలకు రసీదులు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయంపై అధికారులకు తెలియజేశామన్నారు. అయినా వారు ఇంతవరకు ఇద్దరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాము శ్రీనిధి రుణం చెల్లించలేదని ఇప్పుడు ఉన్నతి రుణాలు ఇవ్వడం లేదన్నారు. తమ సొమ్మును కాజేసిన ఇద్దరి సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పొదుపు మహిళలు కోరుతున్నారు.

వెలుగు ఏపిఎం ప్రసాద్ వివరణ

హరి నగరం చెంచు పొదుపు మహిళలకు జరిగిన మోసం గురించి విచారణ చేపడతామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెంచుపొదుపు మహిళలు


జెంట్స్ బ్యూటీ పార్లర్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి

స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

- ఎంపిపి వీరభద్రుడు

ప్రజాశక్తి - చాగలమర్రి : యువత, నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఎంపిపి రామిరెడ్డి వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు ఆకాంక్షించారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని న్యూబిల్డింగ్స్ కాలనీకి చెందిన నిరుద్యోగి పఠాన్ అనీష్ ఖాన్ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో కొత్తగా ఏర్పాటు చేసిన జెంట్స్ సెలూన్ అండ్ బ్యూటీ పార్లర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించేలా వారు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, ముల్లా ఖాదర్ బాషా, ఖాజా రసూల్, బబ్లు, నాగేంద్ర, ఐడియా బాబు, ఖదీర్, అబ్దుల్ మబూసున్నా, బ్రాండెన్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రవీంద్రారెడ్డి, రషీద్ ఖాన్, గౌస్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

20న ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధ్యక్షతన ఈ నెల 20న ఆర్‌కె కన్వెన్షన్ సెంటర్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖధికారి ఎస్.సబీహా పర్వీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇఫ్తార్ విందునకు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు హాజరవుతారని, కావున ముస్లిం సోదరులు అందరూ విచ్చేయాలని కోరారు.

ప్రశాంతంగా ఒకేషనల్ పరీక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా మంగళవారం జిల్లాలో జరిగిన ఒకేషనల్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాధికారి ఎం.అనురాధ తెలిపారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలలో 2,641 విద్యార్థులకు గాను 2,564 విద్యార్థులు హాజరు కాగా 77 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల : బేతంచర్ల పట్టణం శేషారెడ్డి నగర్ కాలనీకి చెందిన కూలి ఎస్.ఉస్మాన్ భాష (52) అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. ఉస్మాన్ బాషాకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. విషయం తెలిసిన ఆ వార్డు కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మధులు అక్కడికి చేరుకుని మృతదేహానికి నివాళ్లులర్పించారు. ఉస్మాన్ బాషా భార్య ఫాతిమాబీకి వైయస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ. 10 వేలు నగదు అందజేశారు. వారి వెంట సచివాలయ సిబ్బంది తేజ, వాలంటీర్ శివ మధు ఉన్నారు.

ఆధార్ కేంద్రాలను ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మండలంలోని బాచేపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాలను ఎంపీడీవో సుబ్బారెడ్డి తనిఖీ చేశారు. బాచేపల్లే గ్రామంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని చూసి రికార్డులను పరిశీలింఆరు. ఆయనతోపాటు ఆర్ బ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

మరోసారి సిఎంగా జగన్‌ను కోరుకుంటున్నారు

- కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్న కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 36వ వార్డులో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు మా భవిష్యత్తు నువ్వే జగన్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి ప్రతిగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి : సిపిఐ

ప్రజాశక్తి - బనగానపల్లె : భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని 54 సర్వే నెంబర్‌లో అక్రమ కట్టడాలను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో భూ కబ్జాలు ఎక్కువయ్యాయని, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని తప్పుడు రిజిస్టర్లు చేయించుకొని ఒకరి తరువాత ఒకరికి మార్చుకొని ఇండ్లు నిర్మించి రూ.లక్షలకు భూ బకాసురులు అమ్ముకుంటున్నారని విమర్శించారు. 54 సర్వేలో ఇదివరకే అక్కడ ఉన్న మెకానిక్లకు ఆటోనగర్ కోసమని అందరికీ పట్టాలి ఇచ్చారని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రభుత్వ స్థలాలను ఆధీనంలోకి తీసుకొని గూడు లేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు శివయ్య, శివ బాల కృష్ణ, కాలింగ రాముడు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్ : పట్టణంలోని 82 మసీదులలో ముస్లిం సోదరులకు శిల్పా సేవ సమితి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందును అందించిన ఎమ్మెల్యేకు పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైసిపి నాయకులు రసూల్ ఆజాద్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, మసీదుల మత పెద్దలు, ముస్లిములుపాల్గొన్నారు.



ప్రజలకు అందుబాటులో ఉండాలి

- వైద్య సేవలను అందించాలి
- జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీశైలం జగద్గురు మఠంలో ఆత్మకూర్ డివిజన్ పరిధిలోని శ్రీశైలం, సున్నిపెంట, వెలుగోడు, కొత్తలచెరువు, కొత్తపల్లి, గోకవరం, పాములపాడు, ఎర్రమఠం, నందికొట్కూర్, ఆత్మకూర్‌లో వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎం, హెల్త్ వెల్నెస్ సెంటర్లలో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి వైద్య ఆరోగ్య సేవలు అందించాలని, విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒలు తమ హెడ్ క్వార్టర్లలో ఉంటూ వైద్య ఆరోగ్య సేవలను అందించాలని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ ప్రభావతమ్మ మాట్లాడుతూ గర్భిణులకు, అప్పుడే పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు ఖచ్చితమైన సమయాలలో వేయాలన్నారు. జిల్లా డిటిసిఓ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ త్వరగా టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి నిర్ధారణ చేసి డాట్స్ పద్ధతిలో మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సూచనల మేరకు అందజేయాలన్నారు. జిల్లా ఎఫ్‌పిసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇప్పిసి ప్రోగ్రాంలో ఆశ, ఏఎన్ఎం, సిహెచ్‌ఒలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య ఆరోగ్య శాఖ సేవలను నిర్వర్తించాలని తెలియజేశారు. జిల్లా మలేరియా ఆఫీసర్ కామేశ్వరరావు మాట్లాడుతూ దోమల నుండి వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేసిన సేవల వివరాలను అందజేస్తే రాష్ట్రానికి అందజేస్తామని తెలిపారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉత్తమ వైద్య ఆరోగ్య సేవలను అందించి జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ ఆత్మకూర్ డివిజన్‌లో వైద్య ఆరోగ్య సేవలను పెంపొందించాలని చెప్పారు. పిహెచ్సి కొట్టాల చెరువు డాక్టర్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ తమ సేవలను పీహెచ్సీ పరిధిలో అందరికీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి కొత్తపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలకృష్ణయ్య, టిబి యూనిట్ ఆత్మకూర్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, శ్రీరాములు నాయక్, ఆరోగ్య కార్యకర్త, విలేజ్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, హెల్త్ వెల్నెస్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ వెంకటరమణ


మంటలు ఆర్పుతున్న గ్రామస్తులు

పశుగ్రాసం దగ్ధం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని ముసలమడుగు గ్రామంలో పశు గ్రాసం దగ్ధమైన ఘటన జరిగింది. గ్రామస్తుల వివరాల మేరకు.. ముసలమడుగు గ్రామానికి చెందిన రైతు షఫీ ఉల్లా పశువుల కోసం పశుగ్రాసం కల్లంలో వామిగా వేసుకున్నాడు. మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు పశుగ్రాసానికి నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. గమనించిన గ్రామస్తులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. 50 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎండ తీవ్రత భారీగా ఉండడం, సోమవారం ఎదురుపాడు గ్రామంలో, మంగళవారం ముసలమడుగు గ్రామంలో పశుగ్రాసాలు దగ్ధం కావడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఎండాకాలంలో విపరీతమైన ఎండలకు రైతన్నలు, పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

నాడు-నేడు పనులు నాణ్యతగా చేపట్టాలి

ప్రజాశక్తి - పాణ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఎంఇఒ కోటయ్య నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నాడు-నేడు పనుల్లో భాగంగా మరుగుదొడ్లు, నీటివసతి, వంట శాలలో ఏమైనా మైనర్ రిపైర్‌లు వుంటే త్వరగా పూర్తి చేయాలని, అలాగే త్వరలో జరగనున్న సమ్మేటివ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి మార్కులను ఆన్లైన్‌లో చేర్చాలని, జగనన్న విద్యా కానుక కిట్లు కూడా వస్తాయని, వాటిని భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం ప్రసాద్, సిఆర్‌పిలు శ్రీహరి, రాజశేఖర్, సిబ్బంది సుభాన్, నాగరాజు పాల్గొన్నారు.

పంచాయతీ నుండి మినరల్ ప్లాంట్‌ను తొలగించండి

ప్రజాశక్తి - చాగలమర్రి

బ్రాహ్మణపల్లిలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉండే మినరల్ వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ కార్యాలయం పరిధి నుండి తొలగించాలని ఆ గ్రామ సర్పంచ్ నెట్ల మహేశ్వరి కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ బిల్లును గ్రామపంచాయతీ నుండి తీసుకుంటున్నారని, ఇందుకోసం ఇప్పటివరకు లక్షల రూపాయలు కట్టారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ విద్యుత్ బకాయిలు గ్రామపంచాయతీ పరిధి నుండి తీసుకుంటే ఉచితంగా నీటిని ప్రజలకు అందించాలని, గ్రామానికి చెందిన వ్యక్తి మాజీ సర్పంచి బిందెకు ఐదు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ విద్యుత్ బకాయిలు కూడా చెల్లించకుండా సొంతంగా వాడుకుంటున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీ ఆర్థిక సంఘం నిధులతో విద్యుత్ బకాయిలను నేటికీ చెల్లిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 6 లక్షల పైన వాటర్ ప్లాంట్‌కే చెల్లిస్తే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఉండే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు తీర్మానం చేసి పంపించినా వారు తొలగించకుండా గ్రామపంచాయతీ ఆర్థిక సంఘం నిధులలో చెల్లించాలంటున్నారన్నారు. గ్రామ పంచాయతీ సభ్యులందరూ నీటిని ఉచితంగా సరఫరా చేయిస్తే విద్యుత్ బకాయిలు చెల్లిస్తామని, అలా కానిపక్షంలో మినరల్ వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని తీర్మానించినట్లు చెప్పారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ కనెక్షన్ తొలగించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు

మేడేను జయప్రదం చేయండి : ఎఐటియుసి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

మే డేను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీ రఘురాం మూర్తి పి సుంకయ్యలు కోరారు. మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, సోమన్న పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలాలను సిపిఐ బృందం పరిశీలన

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలో కోట్ల రూపాయల విలువైన మున్సిపల్ స్థలం, రామకృష్ణ విద్యాలయం ఆట స్థలం ఆక్రమణకు గురవుతుందని తెలిసి మంగళవారం ఆ స్థలాన్ని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీకి 1966లో నివర్తి వెంకట సుబ్బయ్య శ్రీనివాస హౌసింగ్ పేరిట లేవుట్ చేసినప్పుడు రామకృష్ణ విద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు 1/96 సెంట్ల భూమిని ఆటస్థలంగా కేటాయించారని తెలిపారు. అప్పటినుండి ఆట స్థలంగా ఉన్న ఆ స్థలంలో 2006లో రైతు బజారుగా ఉంటే హైకోర్టు ద్వారా ఖాళీ చేయించి మున్సిపల్ అధికారులకు ఆ స్థలాన్ని అప్పజెప్పారని చెప్పారు. కానీ గత వారం రోజులుగా అధికార పార్టీ నాయకుడు ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్నాడని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తుంటే ఉన్నపలంగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా మున్సిపల్ అధికారులు ఆ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించడంతో వైసిపి, టిడిపి నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నంద్యాల పట్టణంలో నిరుపేదలు వేలాది మంది ఇల్లు లేక, నివాస స్థలాలు లేక ఉన్నారని, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి శాసనసభ్యులుగా నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్కరికి ఒక సెంటు స్థలం ఇవ్వలేదన్నారు. పట్టణంలో వేల వందల ఎకరాలు ప్రభుత్వ స్థలాలు భూకబ్జాలు జరుగుతున్నా పట్టించుకోని అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు వాటిపై ఎవరు ఏమి మాట్లాడకుండా నేడు ఆ స్థలంపై విమర్శ, ప్రతి విమర్శలు చేసుకోవడం విచారకరమని అన్నారు. పట్టణంలో గతంలోనే అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తామని గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో అంటే ఆ పార్టీ నాయకులు హామీలు ఇచ్చారని, ఆ హామీ నేటి వరకు అమలు కాలేదని అన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత జిల్లా సెంటర్లో ప్రెస్ క్లబ్ కూడా లేదన్నారు. వివాదమున్న ఆ స్థలంలో అంబేద్కర్ భవనం, ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికి ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఎమ్మెల్యే ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని, టిడ్కో గృహాలను లబ్ధిదారులందరికీ అందజేయాలని, పట్టణ అభివృద్ధికి కషి చేయాలని కోరారు. అలా కాకుండా మున్సిపల్ అధికారులు ఆ స్థలం చుట్టూ కాంపౌండ్ కట్టించి అధికార పార్టీ నాయకులకు గానీ, ఎవరికైనా 100 సంవత్సరాలు లీజుకు ఇవ్వాలని చూస్తే స్థలంలో ఎర్రజెండాలు పాతి ప్రెస్ క్లబ్, అంబేద్కర్ భవనం నిర్మాణానికి సిపిఐ సహకారం అందించి పూర్తి చేస్తామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సిపిఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.


వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఐ ప్రతినిధుల బృందం

వైఎస్ఆర్ బీమా పరిహారం అందజేత

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని శివాలయం వీధికి చెందిన షేక్ మహబూబ్ షరీఫ్ (41) ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులసమ్మ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యనిర్వహణాధికారి సుదర్శనరావు మాట్లాడుతూ వైఎస్సార్ భీమా చేసిన వారు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. అందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేలు మతుడి భార్య మాబుచాన్‌కు అందజేశామన్నారు. మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి మనోజ్,వెల్ఫేర్ నాగవేణి,సచివాలయ కన్వీనర్లు ఉసేన్‌సా, క్రిష్ణంపల్లె మాబు, వైసిపి నాయకులు ముల్లా ఖాదర్ భాష, ఖాజా రసూల్, లడ్డు మాబ్బాష, వాలంటీర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

26న 'గడప గడప' కార్యక్రమం : వైసిపి

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణంలో ఈ నెల 26న నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరవుతారనికో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ ఆఫీసులో సచివాలయ సిబ్బంది అడ్మిన్లు, వెల్ఫేర్, సెక్రెటరీలతో సమావేశం నిర్వహించారు. గడప గడప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, కన్వీనర్ సుల్తాన్, వార్డ్ మెంబర్స్ రాముడు, బోయ శంకర్, రంగస్వామి, రెహమాన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎ.రషీద్

పకడ్బంధీగా రీ సర్వే : తహశీల్దార్

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండలంలోని పార్నపల్లె, యర్రగుంట్ల గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. మంగళవారం ఆమె మండల సర్వేయర్ శివ ప్రసాద్‌తో కలిసి పార్నపల్లెలో జరుగుతున్న రీ సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ హయాంలో పాతిన సర్వే రాళ్ల ఆధారంగానే నేటికీ భూములను కొలుస్తుంటారని, ఈ వందేళ్ల కాలంలో భూముల యాజమానులు మారినా, ఆయా భూముల పంపకాల మూలంగా భాగాలుగా చేసినా సర్వే నెంబర్లు మాత్రం అవే కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో భూముల రీ సర్వే, రికార్డుల సమగ్ర ప్రక్షాళన చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రీ సర్వేపై ఇప్పటికే ఆయా గ్రామాల్లో గ్రామ సభలు, కర పత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రైతులు ప్రతి ఒక్కరూ తమ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర ఏవైనా ఆధారాలు తీసుకుని సమగ్ర రీ సర్వేకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఫీల్డ్‌లో ఎవరు ఉన్నారనే అంశంపై (గ్రౌండ్ ట్రూతింగ్) రీ సర్వే చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన రోవర్ ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించి శాటిలైట్ ద్వారా రీ సర్వే చేస్తున్నట్లు వివరించారు. రీ సర్వే కోసం ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక వీఆర్వోతో పాటు ఆయా గ్రామాల్లోని విఆర్ఏలతో కలిసి టీమ్‌లుగా విభజించినట్లు చెప్పారు. ఈ టీమ్ సభ్యులు ప్రతి రోజు సమారు 50 ఎకరాల చొప్పున టార్గెట్ పెట్టుకొని సర్వే కొనసాగిస్తున్నారని, ఇప్పటికి పార్నపల్లెలో 250 ఎకరాలు, ఎర్రగుంట్లలో 300 ఎకరాలు సర్వే చేశారన్నారు. పార్నపల్లె గ్రామంలో 3450 ఎకరాల విస్తీర్ణం ఉండగా 459 సర్వే నెంబర్లు, 1650 మంది పట్టాదారులు ఉన్నారన్నారు. ఎర్రగుంట్లలో 2517 ఎకరాల విస్తీర్ణం, 518 సర్వే నెంబర్లు, 2326 మంది పట్టాదారులు ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వో తిరుపాలు, గ్రామ సర్వేయర్ రహిమాన్, విఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


భూ సర్వే పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉమారాణి

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-డోన్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ ఐవిఆర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అమరావతి జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 41వ రోజు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 పే స్కేల్ అరియర్స్ ఇవ్వాలని, పెండింగ్ ఉన్న మూడు డిఏలను తక్షణమే ఇవ్వాలన్నారు. 2022 పే స్కేల్‌లో జరిగిన అవకతవకలపై పే అనామలిష్ కమిటీని వేసి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ నారాయణ, ఏడిసి చంద్రుడు, డ్రైవర్ చంద్ర, ఎంహెచ్ భగవాన్, ఎంవి రాముడు, ఈసమ్మ, అలీ సాహెబ్, తిరుపాలు, ఎస్ఎస్ రాముడు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు

ఉపాధి పనులను ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్నకంబలూరు గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడిఒ మధుసూదన రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధి కూలీలకు సంబంధించి మస్టర్ చదివి హాజరు వేశారు. ఉదయం 6 గంటలకు పనులకు వచ్చి 10 గంటల వరకు పనిచేసే వెళ్లాలని కూలీలకు సూచించారు. కొలతల ప్రకారం 272 రూపాయలు వేతనం వచ్చే విధంగా పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు అటెండెన్స్ ఎన్ఎన్ఎంఎస్ యాప్ ద్వారా రెండు ఫోటోలు పంపాల్సి ఉంటుంది కాబట్టి దానిపైన కూడా అవగాహన కల్పించాలన్నారు. ఏపిఓ ప్రతాప్, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దమ్మకు బిసి ఇందిర ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి బనగానపల్లె

మండలంలోని యనకండ్ల పొలిమేరలో వెలసిన పెద్దమ్మ అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యనకండ్ల గ్రామ సర్పంచ్ చిన్న గోవిందు ఆహ్వానం మేరకు ఆమె హాజరై పొలిమేర పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం సమీపంలోని కొండమాయపల్లి పెట్రోల్ బంకు సమీపంలో మంగళవారం మోటార్ సైకిల్ బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. రుద్రవరం గ్రామానికి చెందిన మనోహర్ సిరివెళ్ల నుంచి రుద్రవరం వస్తుండగా పెట్రోల్ బంకు సమీపంలో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతన్ని 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మోడీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ

(5వ పేజీ తరువాయి..) కార్యదర్శులు ధనుంజయ, నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, నాయకులు పాల్గొన్నారు. అలాగే నంద్యాల పట్టణంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి పాదయాత్రలు ఐదో రోజు కొనసాగాయి. పట్టణంలోని తోటలైన్ ఏరియా, మహానందీశ్వర టెంపుల్, ఆత్మకూరు బస్టాండ్ ఏరియాలో ప్రచార భేరి పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **డోన్ :** దేశంలోని మతతత్వ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు, మోడీ పాలనకు ప్రజలు చమర గీతం పాడాలని సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, కె.నాగరాజులు తెలిపారు. పట్టణంలోని వైయస్సార్ నగర్‌లో 5వ రోజు ప్రచార బేరి పాదయాత్ర కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం శ్రీరామ నగర్ శాఖ కార్యదర్శి షేమిమ్ బేగం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అశోక్, మహిళ సంఘం నాయకురాలు అమృత, మాధవి, ఉస్సేన్‌బీ, డివైఎఫ్ఐ నాయకులు చరణ్ పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని రామాపురం గ్రామంలో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రాజేష్, డేవిడ్, శ్రావణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




బండి ఆత్మకూర్ : రామాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ALLAGADDA
O.S.No. 69/2021

Meda Venkata Ramaiah. ...PLAINTIFF

- VS-

1) Gunda Venkata Satya Narayana Rama Gurappa
2) Gunda Chakrapani ...DEFENDANTS

SUMMON TO THE DEFENDANT NO. 2

Gunda Chakrapani,S/o Venkata Satyanarayana Rama Gurappa,R/o. Satyanarayana General store,Shop no. B-33, Balaji complex,Near N.T.R, Complex, Nandyal - town & Mandal, Kurnool - District, Present Nandyal - District.

Whereas the above named suit filed by the plaintiff against you for realization of debt, You are hereby required to appear in the Court on the 27-04-2023 in person or by pleader duly instructed and able to answer all the materials questions related to the above proceedings. ALSO take notice in default of your appearance on the aforesaid day. The issue will be settled and the petition heard and determined in your absence. You shall also bring will you or send by your pleader and document which the petitioner desires to inspect and any document on which you intent to rely in support of your defence.

By order of the court

C.V. RAMANA RAO
ADVOCATE FOR PETITIONER

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ALLAGADDA
I.A.No.171/2021 IN O.S. No. 69/2021

Meda Venkata Ramaiah. ...PLAINTIFF

- VS-

1) Gunda Venkata Satya Narayana Rama Gurappa
2) Gunda Chakrapani. ...DEFENDANTS

Notice to Respondent NO. 2

Gunda Chakrapani,S/o Venkata Satyanarayana Rama Gurappa,R/o. Satyanarayana General store,Shop no. B-33, Balaji complex,Near N.T.R, Complex, Nandyal - town & Mandal, Kurnool - District, Present Nandyal - District.

Whereas the above named petition filed a petition against the Respondent for attachment of petition schedule property before judgement you are hereby required to appear in the Court on the 27- 04-2023 in the forenoon in person or by pleader duly instruted and able to answer all the meterials question related to the above proceedings. ALSO take notice in default of your appearance on the aforesaid day. The issue will be settled and the petition heard and determined in your absence. You shall also bring will you or send by your pleader and document which the petitioner desires to inspect and any document on which you intent to rely in support of your defence.

By order of the court

C.V. RAMANA RAO
ADVOCATE FOR PETITIONER

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి : ఆళ్ళగడ్డ
OS No. 416/2019

అంబటి వెంకట నారపు రెడ్డి. ...వాది

V/S

షేక్ మహబూబ్ బాషా. ...ప్రతివాది

TO
షేక్ మహబూబ్ బాషా,
S/o మహబూబ్ సాహెబ్,
Employee, Live Stock Assistant,
Veterinary Dispensary,
W. కొత్తపల్లె (గ్రామం),
దొర్నిపాడు మండలం,
కర్నూలు జిల్లా. ప్రస్తుతం నంద్యాల జిల్లా.

సమను

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన నీవు సమన్లు తీసుకొకుండా ఉన్నందున నీ యొక్క హాజర నిమిత్తం వాయిదా 26/04/2023న వేసివున్నారు. నీవు ఆ తేదిన స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని కోర్టువారి ఎదుట హజరై ఆక్షేపణలున్న ఎడల తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 26/04/2023

B.SIVA PRASADA RAO,
B.A.L.B.,
ADVOCATE
ALLAGADDA - 518543,
NANDYLA DIST.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No.185/2020

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆళ్లగడ్డ
R/its చీఫ్ మేనేజర్. ...వాది

V/S

1) జి.తులశమ్మ
2) ఆర్.లక్ష్మిరెడ్డి. ...ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రసు
గంగరాజుల తులశమ్మ,
W/o. పెద్ద సుబ్బరాయుడు,
R/o చిన్న బోధనం - గ్రామం,
చాగలమర్రి మండలం, నంద్యాల జిల్లా.

పై నెంబరు దావాలో వాది బాకీ రాగోరి 1,2 ప్రతివాదులపై దావా దాఖలు చెయ్యగా కోర్టు వారు 1 వ ప్రతివాదికి సమన్లు ఎన్నిసార్లు పంపిననూ మీ నుండి ఎటువంటి జవాబు లేనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై 24-04-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గాని, మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో పై దావాను తీర్మానము జరుగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 24-04-2023

పి.యస్.మహబూబ్ బాష,
వాది తరపున అడ్వకేట్,
చాగలమర్రి - పోస్ట్,
నంద్యాల - జిల్లా